# కళ్లెదుటే బ్రహ్మాండమైన అభివృద్ధి

- **కోటకు పూర్వ వైభవం తీసుకొస్తున్న**
- **వాడవాడలా సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం**
- **తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**
- **మద్దతు తెలిపిన పద్మశాలీ పెద్దలు**



32వ డివిజన్‌లో చీరెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేందర్, కార్పొరేటర్ పద్మ

ఖిలావరంగల్, అక్టోబర్ 5: బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోటలో కళ్లెదుటే బ్రహ్మాండమైన అభివృద్ధి కనిపిస్తున్నదని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. గురువారం 38వ డివిజన్ పడమరకోటలో కాకతీయ మిత్రమండలి కమ్యూనిటీ భవనం, పద్మశాలీ వీధిలోని పద్మశాలీ కమ్యూనిటీ భవనం పైఅంతస్తుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నన్నపునేని మాట్లాడుతూ కోటకు పూర్వ వైభవం తీసుకొస్తున్నట్లు తెలిపారు. గత పాలకులు ఖిలావరంగల్‌ను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో తాను ఎంతో అభివృద్ధి చేశానన్నారు. వాడవాడలా సీసీరోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. గతంలో పద్మశాలీ కమ్యూనిటీ భవనానికి రూ. 30 లక్షలు కేటాయించామని, ప్రస్తుతం పైఅంతస్తు కోసం మరో రూ. 33 లక్షలు కేటాయిచింనట్లు చెప్పారు. ప్రతిపక్ష నేతలు ఓట్ల కోసం వచ్చినప్పుడు ప్రజలు నిలదీయాలని కోరారు. నేటి సభకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే నరేందర్‌కు వచ్చే ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు పద్మశాలీ కుల పెద్దలు ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బైరబోయిన ఉమ, మాజీ కార్పొరేటర్ దామోదర్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు, పరపతి సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

**ఆడబిడ్డలకు పుట్టింటి చీరె..**

కరీమాబాద్: సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని రాష్ట్రంలోని ఆడబిడ్డలకు సీఎం కేసీఆర్ పుట్టింటి పట్టుచీరెలను కానుకగా అందిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. 32వ డివిజన్‌లో మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు పండుగలకు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం కానుకలు అందిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లం పద్మ, మాజీ కార్పొరేటర్లు నాగపురి కల్పన, పల్లం రవి, డివిజన్ అధ్యక్షుడు పొగాకు సందీప్, నాయకులు వెలిదె శివమూర్తి, జీడబ్ల్యూఎంసీ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, ఎమ్మెల్యే రూ. 18 లక్షలతో ఆదర్శ పరపతి సంఘం ఆవరణలో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సిద్దం రాజు, కమిటీ సభ్యులు నాగపురి సంజయ్‌బాబు, మండ వెంకన్న, వంగరి కోటి, వెలిదె శివమూర్తి, కాజీపేట తిరుమలయ్య, అన్న రాజేశ్, పొగాకు సందీప్, బైరగోని మనోహర్ పాల్గొన్నారు. అంతేకాకుండా ఇన్నర్ రింగ్‌రోడ్డు పనులను ప్రారంభించారు.

**మంత్రి సభను జయప్రదం చేయాలి**

కాశీబుగ్గ: ఖిలావరంగల్‌లో శుక్రవారం నిర్వహించనున్న మంత్రి కేటీఆర్ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నరేందర్ పిలుపునిచ్చారు. ఓసిటీలోని క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్‌తోపాటు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో సమీక్షించారు. నేడు ఖిలావరంగల్ వాకింగ్ గ్రౌండ్‌లో జరుగనున్న అభివృద్ధి పనుల శంకుస్థాపన, సంక్షేమ సభకు మంత్రి కేటీఆర్ హాజరు కానున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

**బీఆర్ఎస్‌లో పలువురి చేరిక**

వరంగల్ 23వ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు చిప్ప వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డివిజన్‌లోని వివిధ పార్టీల నాయకులు 35 మంది బీఆర్ఎస్‌లో చేరారు. క్యాంపు కార్యాలయంలో వారికి ఎమ్మెల్యే నరేందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నేతలు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే నరేందర్ తెలిపారు.



గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నరేందర్



రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్పీవో వెంకటేశ్వర్లు

## పల్లెప్రగతి పనులపై దృష్టి సారించాలి

నల్లబెల్లి, అక్టోబర్ 5: పల్లెప్రగతి పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని డీఎల్పీవో వెంకటేశ్వర్లు సూచించారు. శనిగరం, రాంపూర్‌ను గురువారం ఆయన సందర్శించారు. శ్మశానవాటికలు, డంపింగ్ యార్డులు, నర్సరీలు, పల్లెప్రకృతి వనాలు, గ్రామాల సుందరీకరణ పనులను పరిశీలించారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనంతరం గ్రామ పంచాయతీల్లో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో కూచన ప్రకాశ్, కార్యదర్శులు జ్యోతిక, రంజిత్, జీపి సిబ్బంది పాల్గొన్నారు.



లేబర్‌కాలనీలో ప్రచారం చేస్తున్న కళాకారులు

### సంక్షేమ పథకాలపై టీఎస్ఎస్ ప్రచారం

కాశీబుగ్గ, అక్టోబర్ 5: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో గురువారం లేబర్‌కాలనీలో ప్రచారం నిర్వహించారు. కలెక్టర్ ప్రావీణ్య, డీపీఆర్వో అయుబ్ అలీ ఆదేశాల మేరకు కళాకారులు ఆటపాటల ద్వారా ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కళాకారుడు శివ, తాళ్లపల్లి అశోక్, రామంచ భరత్, మరుమల్ల ఆనందం, అంకం రామనాథం, ఈటెల సమ్మయ్య, కందగట్ల రామకృష్ణ, హింగె అరవింద్, ఇల్లందుల సతీశ్, ఎలబోయిన రాజు, మాటేటి అనిత, గుగులోత్ శాలిని, మైదం ఝాన్సీ, మేకల హరిత పాల్గొన్నారు.

### నేడే సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభం

గిర్మాజీపేట, అక్టోబర్ 5: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు పౌష్టికాహారం అందించి, చదువుపై దృష్టి సారించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో ప్రతిష్టాత్మక పథకానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా శుక్రవారం జిల్లాలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించనున్నట్లు డీఈవో డీ వాసంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా జిల్లాలోని 42,249 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనున్నట్లు పేర్కొన్నారు. నేడు ఈ పథకాన్ని నర్సంపేట నియోజకవర్గంలోని పాకాల రోడ్‌లోని జిల్లా పరిషత్ మోడల్ ఉన్నత పాఠశాల, వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని మట్టెవాడ ఉన్నత పాఠశాల, వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఇల్లంద ఉన్నత పాఠశాలలో ఉదయం 8.45 గంటలకు ప్రారంభించనున్నట్లు డీఈవో తెలిపారు.

### ఆడబిడ్డలకు సీఎం కేసీఆర్ కానుక

గిర్మాజీపేట, అక్టోబర్ 5: రాష్ట్రంలోని ఆడబిడ్డలకు కానుకగా సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరెలు అందిస్తున్నారని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. గురువారం రాత్రి మండిబజార్‌లో 24, 25వ డివిజన్ల మహిళలకు కార్పొరేటర్లు ఆకుతోట తేజస్విని, బస్వరాజు శిరీషతో కలిసి బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత ఆకుతోట శిరీష్, బీఆర్ఎస్ డివిజన్ల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### 'సైఫ్ సస్పెన్షన్ కొనసాగించాలి'

వరంగల్ చౌరస్తా, అక్టోబర్ 5: కాకతీయ మెడికల్ కళాశాల పీజీ అనస్థీషియా మొదటి సంవత్సరం విద్యార్థిని ధరావత్ ప్రీతి ఆత్మహత్యకు కారణమైన సీనియర్ విద్యార్థి సైఫ్ సస్పెన్షన్‌ను యథావిధిగా కొనసాగించాలని ప్రీతి తండ్రి ధరావత్ నరేందర్ కోరారు. ఈ మేరకు గురువారం ఆయన కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ దివ్వెల మోహన్‌దాస్‌కు వినతిపత్రం అందజేశారు. కమిటీ పునఃవిచారణ పారదర్శకంగా నిర్వహిస్తామని ఆయనకు హామీ ఇచ్చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

### నకిలీ సర్టిఫికెట్ల ముఠా సభ్యుడి రిమాండ్

పోచమ్మమైదాన్, అక్టోబర్ 5: కాళోజీ నారాయణరావు హెల్త్ వర్సిటీలో ఎంబీబీఎస్ సీట్ల కోసం నకిలీ సర్టిఫికెట్లు సృష్టించిన ముఠాలో సభ్యుడైన ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల జిల్లా వేదులపల్లికి చెందిన కర్రెద్దుల విజయభాస్కర్‌ను అరెస్టు చేసి గురువారం రిమాండ్‌కు తరలించినట్లు మట్టెవాడ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏడుగురు నాన్ లోకల్ విద్యార్థులను లోకల్‌గా నకిలీ స్టడీ సర్టిఫికెట్లు సృష్టించి కాళోజీ యూనివర్సిటీలో సీట్లు ఇప్పిస్తామని రూ. లక్షలు కాజేసిన ఘటనలో మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు పోలీసులు రెండు టీములుగా ఏర్పడి ఆంధ్రప్రదేశ్‌లో గాలింపు చర్యలు చేపట్టారు. ప్రధాన సూత్రదారి నాగేశ్వర్‌రావు తప్పించుకుని తిరుగుతుండగా, సభ్యుడు విజయభాస్కర్‌ను పోలీసులు బెంగుళూరులో అదుపులోకి తీసుకుని వరంగల్‌కు తరలించి కోర్టులో హాజరుపర్చినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## 'ఎరుకల కులస్తుల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి అభినందనీయం'

కాశీబుగ్గ, అక్టోబర్ 5: ఎరుకల సామాజికవర్గ అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి అభినందనీయమని ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేతిరి రాజశేఖర్ అన్నారు. మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు చేతులమీదుగా శుక్రవారం శాస్త్రీయ పద్ధతిపై పందులపెంపకం చేసేందుకు రూ. 60 కోట్ల నిధుల పథకం అమలు చేస్తున్నందున వరంగల్ నుంచి బయల్దేరివెళ్లారు. ఈ సందర్భంగా కేతిరి రాజశేఖర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు పల్లకొండ ప్రభాకర్, మానుపాటి రమేశ్, బిజిలి ప్రశాంత్, ఓని సదానందం, బదనాపురం సురేశ్, ఓని రాజు, శ్రీను, సంగెం మండల అధ్యక్షుడు పల్లకొండ బిక్షపతి, రాయపురం సమ్మయ్య, రాయపురం రమేశ్ పాల్గొన్నారు.



ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

### విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

పోచమ్మమైదాన్, అక్టోబర్ 5: రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ ఆధ్వర్యంలో మట్టెవాడ ఉన్నత పాఠశాలలోని వంద మంది విద్యార్థులకు గురువారం ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో విజయ్‌కుమార్, హెచ్‌ఎం అరుణ, రోటరీ క్లబ్ అధ్యక్షుడు మామిడాల రమేశ్‌బాబు, సభ్యులు కొండూరు శివప్రసాద్, శివ్వ వెంకటేశ్వర్‌రావు, గుమ్మడవెల్లి సురేశ్, అనంతుల కుమారస్వామి, రామగిరి రవీందర్, బ్రహ్మదేవర ఆనందరావు, కలువ బద్రీప్రసాద్, గంటా వేణుగోపాల్ పాల్గొన్నారు.

## మంత్రి సభకు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్




సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నన్నపునేని, కలెక్టర్ ప్రావీణ్య

ఖిలావరంగల్, అక్టోబర్ 5: రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సంక్షేమ సభకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పీ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ఖిలావరంగల్‌లో జరుగనున్న సంక్షేమ సభ స్థలాన్ని గురువారం రాత్రి కలెక్టర్‌తోపాటు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సందర్శించారు. సభా వేదికపై ప్రముఖులకు సీటింగ్ ఏర్పాట్లు, లబ్ధిదారులు, ప్రజలు కుర్చునేందుకు ఏర్పాటు చేసిన గ్యాలరీలను పరిశీలించారు. మంత్రి పర్యటన ప్రారంభమై.. పూర్తయ్యే వరకూ ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. ముఖ్యంగా సభకు వచ్చే వారికి తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. రెవెన్యూ, పోలీసు, సంక్షేమ శాఖ, శానిటేషన్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ తదితర విభాగాలకు చెందిన అధికారులు సమన్వయం చేసుకుంటూ సభను విజయవంతం చేయాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, ఆర్డీవో వాసుచంద్ర, తహసీల్దార్ నాగేశ్వర్‌రావు ఉన్నారు.

## డీఎంహెచ్‌వోకు టీఎన్జీవోస్ నేతల సన్మానం

గిర్మాజీపేట, అక్టోబర్ 5: భూపాలపల్లి డీఎంహెచ్‌వోగా నియమితులైన డాక్టర్ చల్లా మధుసూదన్‌ను టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల రాంకిషన్ ఆధ్వర్యంలో యూనియన్ నేతలు గురువారం డీఎంహెచ్‌వో కార్యాలయ ఆవరణలో సన్మానించారు. జిల్లాలో ప్రోగ్రాం అధికారిగా పని చేస్తూ ఉన్నతాధికారుల మన్ననలు పొందిన డాక్టర్ చల్లా మధుసూదన్ పదోన్నతిపై వెళ్లడం సంతోషంగా ఉందని రాంకిషన్ అన్నారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, ఉపాధ్యక్షులు మురళీధర్ రెడ్డి, గద్దల రాజు, సిటీ అధ్యక్షుడు వెలిశాల రాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి వంగ రవీందర్, త్రివేణి, రామకృష్ణ, పాలకుర్తి మధు, మెడికల్ ఫోరం అధ్యక్షుడు మాడిశెట్టి శ్రీనివాస్, కార్యదర్శి రజినీకాంత్, విద్యాసాగర్‌రెడ్డి, రాధిక, పృథ్వీ, రాజ్‌కుమార్, ఆఫీస్ సూపరింటెండెంట్ వేణుగోపాల్, సంగెం యూనిట్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, శ్రీకాంత్, విజయ్, సుదర్శన్, గౌస్, షమీమ్ సుల్తానా పాల్గొన్నారు.



మధుసూదన్‌ను సన్మానిస్తున్న టీఎన్జీవోస్ నేతలు